


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శుక్రవారం | 30 జనవరి 2026

పేజీలు 8


## మిల్లర్ల ఇష్టారాజ్యం..

- మూగతి పారిశ్రామికవాడలో పత్తి రైతులను దోపిడి..!
- ధరల కుదేలుతో అన్నదాత విలవిల
- ప్రభుత్వానికి పన్ను ఎగవేతల్లో పై చేయి
- చిత్తు పేపర్లపై బిల్లులు.. ప్రభుత్వ ఖజానాకు గండి

# పత్తిరైతు కుదేలు..!



మిల్లులో ఉన్న పత్తి నిలువలతో రైతులు

**ఎమ్మిగనూరు మేజర్ న్యూస్ ప్రతినిధి :** అరకోరా పండిన పంట అమ్ముకోవడానికి కూడా అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు.. శ్రమపడి పండించిన పంటలను అమ్ముకోకపోతే అడివిలా మారిన పరిస్థితులు దాపురించాయి. ఎలాంటి కష్టాలు నష్టాలు ఎదుర్కోకుండా అన్నదాతలను నిలువు దోపిడీ చేస్తున్నారు. నందవరం మండలం ముగతి పారిశ్రామిక వాడలో నెలకొల్పబడిన పత్తి మిల్లులు యాజమాన్యాలు ఒకరిద్దరు చేస్తున్న దోపిడి తో అన్నదాతల విలవిలలాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిసిఐ ద్వారా నాణ్యమైన పత్తిని కొ 8100 రూపాయల ధర నిర్ణయించి కొనుగోలు చేసింది.. మంత్రాలయం, నాగలదిన్నె వై జంక్షన్ సమీపంలో ఉన్న ఓ మిల్లర్ రైతులను దోపిడీ చేస్తున్నట్టు ఆరోపణలు బలంగా ఉన్నాయి.. ఆయన చెప్పిందే ధర.. చిత్తు పేపర్ పై కొనుగోలు బిల్లులు వేసి మిగతా 2లో

### రహదారి భద్రతా నియమాలు

# ప్రతి ఒక్కరూ పాటించాలి

- కర్నూలు కలెక్టర్ డాక్టర్.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రతిఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించి, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి పేర్కొన్నారు. 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం కలెక్టరేట్ ప్రాంగణం నుండి రాజ్ విహార్ వరకు నిర్వహించిన వాక్థాన్‌ను కలెక్టర్, ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అతివేగం, మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడపడమే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని అన్నారు. జాగ్రత్తలు పాటించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్పీ మాట్లాడుతూ రహదారి భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మిగతా 2లో




జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎస్పీ

# వేరుశనగ అ'ధర'హో..!

- కర్నూలు మార్కెట్ యార్డులో రికార్డు స్థాయిలో ధాన్యం రేట్లు
- హర్షం వ్యక్తం చేసిన అన్నదాతలు



మార్కెట్‌కు వచ్చిన వేరుశనగ

**కర్నూలు జడ్పీ, మేజర్‌న్యూస్ :** కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో పంట ఉత్పత్తుల ధరలు రోజురోజుకు పెరుగుతూ అదరహో అనిపిస్తున్నాయి. గురువారం మార్కెట్ యార్డులో పంట ఉత్పత్తులు రికార్డు స్థాయి ధరలు పలుకుతున్నాయి. వేరుశనగ క్వింటాలు ధర రూ.15,001లు పలికింది. ఇది రాష్ట్ర చరిత్రలోనే ఏ మార్కెట్ యార్డులో పలుకలేదు. అలాగే కందుల ధరలు కూడా రోజురోజుకు పెరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వీటితో పాటు ఎండు మిర్చి కూడా రికార్డు స్థాయిలో రూ.23,500ల వరకు ధర పలికింది. కర్నూలు మార్కెట్‌కు 1.062బస్తాల వేరుశనగ రాగా కనిష్టంగా రూ.5,508లు ధర పలుకగా, గరిష్టంగా రూ.15,001లు పలికింది. అలాగే నిత్యావసర వస్తువులు కందులు మార్కెట్‌కు 8,134బస్తాలు రాగాకనిష్టంగా రూ.4,312లు, గరిష్టంగా రూ.9,216లు ధర పలికింది. మిగతా 2లో

# హులికన్వి ప్రాజెక్టు నీటితో రైతులకు భరోసా

- రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం పని చేస్తోంది
- రైతుల పంటలకు ఊపిరిపోసిన హులికన్వి ప్రాజెక్టు
- హులికన్వి ప్రాజెక్టు నుంచి 200 క్యూసెక్కుల నీరు విడుదల

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** హులికన్వి ప్రాజెక్టు ద్వారా సాగునీటితో రైతులకు భరోసా కూటిమి ప్రభుత్వం కల్పించిందని రాష్ట్ర టిడిపి రైతు విభాగంఅధికార ప్రతినిధి నరవరమాకాంతరెడ్డి మంత్రాలయం టిడిపి నేత రామకృష్ణారెడ్డి.ఎల్. ఎల్ సి కాలువ సాగునీటి సంఘం అధ్యక్షులు టిప్పుసుల్తాన్ పేర్కొన్నారు. గురువారం ఎల్లెల్సీకాల్వ డిప్యూటీఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ అధ్వర్యంలో హులికన్వి ప్రాజెక్టుకు రామ కృష్ణారెడ్డి. నరవరమాకాంత రెడ్డి. ఎల్. ఎల్. సి కాలువ సాగునీటి సంఘం అధ్యక్షులు టిప్పు సుల్తాన్ కలసి ప్రత్యేక పూజలు చేసి జలహారతి చేసిన అనంతరం ప్రాజెక్టు నుంచి సాగు నీటిని విడుదల చేశారు. మిగతా 2లో



నీటిని విడుదల చేసిన దృశ్యం

# మచ్చలేని నాయకుడు చంద్రబాబు

- జనసేన నాయకుడు బండ్ల గణేష్
- నంద్యాలలో బండ్ల గణేష్‌కు ఘన స్వాగతం

**నంద్యాల, మేజర్ న్యూస్ బ్యూరో :** రాజకీయాల్లో మచ్చలేని నాయకుడు చంద్రబాబు అని జనసేన నాయకుడు బండ్ల గణేశ్ అన్నారు. నంద్యాలలో ఆయనను అర్ధరాత్రి అక్రమ అరెస్ట్ చేశారని ఈ ప్రాంతానికి చేరుకోవడంతో భావోద్వేగానికి గురవుతున్నానన్నారు.ఆయనపై పెట్టిన అక్రమ కేసులు ఆధారాలు లేకపోవడంతో న్యాయ స్థానం కొట్టివేసిందని గుర్తు చేశారు. మిగతా 2లో



స్వాగతం పలుకుతున్న మహిళలు

**కాంట్రాక్టు ఉద్యోగ ప్రకటన**

నంద్యాల జిల్లా 220KV సబ్ స్టేషన్, నంద్యాల AP Transco నందు పొరుగుసేవ పద్ధతిలో పనిచేయుటకు ఒక అవుట్ సోర్సింగ్ సిబ్బంది కావలెను.

Skilled :- I.T.I Electricals,

పైన తెలిపిన చోట కేవలం అవుట్ సోర్సింగ్ పద్ధతిలోనే నియమించబడును. ఇది కేవలం తాత్కాలికం మాత్రమే వాటిని భర్తీ చేయుటకు గాని మార్పు చేయుటకు గాని పూర్తిగా రద్దు చేయుటకు గానీ కాంట్రాక్టర్ కే ఉండును. అభ్యర్థులు వారి బయోడేటా, ధృవీకరించిన విద్యార్హత పత్రములతో మీ సేవ ద్వారా జారీ చేయబడిన ఇతర ధృవ పత్రములవలన జతచేసి కవర్ పైన ఉద్యోగం పేరు వ్రాసి సీల్డు కవరు ద్వారా క్రింద తెలిపిన అడ్రసుకు పంపవలెను స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ROR- Points

220 KV Nandyal Skilled -SC

మీ యొక్క ధరఖాస్తులు 13.02.2026 తేదిలోపు ఈ క్రింది అడ్రస్సుకు అందజేయగలరు.

The circle inspector, A.P.T.S Office of the SE/operation) A.P.S.P.D.C.L/Kurnool-518003.AP.

**ఎస్. లక్ష్మిరెడ్డి, కాంట్రాక్టర్,** సెల్ : 9963511234

# వేరుశనగ అ'ధర'హో..!

(మొదటి పేజీ తరువాయి)



రైతు, ట్రేడర్‌ను సన్మానిస్తున్న కార్యదర్శి

అలాగే మిర్చి కూడా కనిష్టంగా రూ.22,222లు, గరిష్టంగా రూ.23,489లు పలికింది. ఔషదాలకు ఉపయోగించే వాము ధర కూడా రికార్డు స్థాయి లోనే ధరలు నమోదయ్యాయి. కనిష్టంగా రూ.1,2 88లు, గరిష్టంగా రూ.28,158వరకు పలికింది.

**వేరుశనగ రైతుకు సన్మానం ః-** కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో లక్ష్మి గాయత్రీ ట్రేడర్స్ కమీషన్ ఏజెంట్ షాపునకు కోటకొండ గ్రామ రైతు వెంకటేశ్వర్లు 8బస్తాల వేరుశనగ కాయలు గురువారం తెచ్చారు. వీటిని ఇనాం పద్దతిన షబ్బీర్ ట్రేడర్స్ అనే వ్యాపారస్తుడు క్వింటాలు వేరుశనగ రూ.15వేల ధరకు కొన్నారు. దీంతో గత కొన్నేళ్లుగా ఏ మార్కెట్ యార్డులో లేని ధర కర్నూలు యార్డులో ధర పలికింది. ఇందుకు గాను మార్కెట్‌యార్డు కార్యదర్శి జయలక్ష్మి రైతు వెంకటేశ్వర్లును, వ్యాపారి షబ్బీర్‌ను పూలమాలతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

# ఉత్తమ ఎంపీడీఓకు అధికారుల సన్మానం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** ఉత్తమ ఎంపీడీఓగా ఎంపికైన ఎంపీడీఓ రాణెమ్మకు మండలంలో అభినందనలు వెలువెత్తుతున్నాయి లభించింది. బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాణెమ్మ ను మండల టీడీపీ నాయకులు బెళగల్ టీడీపీ దళిత నాయకుడు భీమన్న మండల అధికారులతో కలసి ఎంపీడీఓకు పూలు పండ్లు అందించిశాలువా కప్పి సన్మానించారు. అనం తరం ఎంపీడీఓమాట్లాడుతూ మండలం నుండి ఉత్తమ అధికారులగాఎంపిక కావడమనేది స్థానిక నాయకులు, అధికారులు అందిం చిన సహకారం వల్లనే సాధ్యమైందని,నాపై మరింత బాధ్యత పెంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి, షాషావలి,ఏఎస్ఓ శ్రీనివాసులు, సినియర్ అసిస్టెంట్ ప్రకాష్,జూనియర్ అసిస్టెంట్ మంజుల, మండల టీడీపీ దళిత నాయకుడు భీమన్న తదితరులు పాల్గొన్నారు.



# మిల్లర్లదే ఇష్టారాజ్యం..పత్తిరైతు కుదేలు..!



తెల్ల కాగితం పై పత్తి కొనుగోలు బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వాన్ని కూడా ముంచేస్తున్నారు.. మార్కెట్ యార్డ్ నుండి అనుమతులు ఉన్నాయని నేపంతో అన్నదాత తీసుకొచ్చిన పత్తి పంటను 5500 రూపాయల నుండి 7100 వరకు మాత్రమే కొనుగోలు చేసి నడ్డి విరుస్తున్నారు. వాహనాల్లో తీసుకొచ్చిన పత్తి పంటను తన మిల్లుకు సమీపంలో ఉన్న వే బ్రిడ్జి కాటా తోకొనుగోలుచేసినప్పటికీ అదితరుగునెపంతోమరింతఅన్నదాతను దోపిడీ చేస్తున్నారు. బాజు అంటూ బాదేస్తున్నారు.. దళారులను పెట్టుకుని కమిషన్ పేరిట దోచుకు తింటున్నారు.. ముందుగానే డబ్బులు చెల్లిస్తున్నామని వడ్డీతో నడ్డి విరుస్తున్నారు. ఇంత దోపిడి జరుగుతున్న అనుమతులు ఇచ్చిన మార్కెట్ యార్డ్ అధికారులు మాత్రం మా దగ్గర నుండి వారి కొనుగోలు అనుమతులు ఇచ్చామే తప్ప వారు ఎలా కొన్నా.. ఎలాంటి బిల్లులు వేసుకున్న తమకు సంబంధం లేదన్నట్టు ఉన్నారు. ఇక తూనిక ల శాఖ అధికారులు ఆ వైపు కన్నెత్తి కూడా చూడరు అన్నది అక్కడి వ్యాపారుల మనో ధైర్యం.. ఒక తెల్ల కాగితం పై పత్తి కొనుగోలు బిల్లు వేస్తుంటే ప్రభుత్వ ఖజానాకు ఎంత గండి పడుతుందని గ్రహించక ఆదాయపు పన్ను శాఖ అధికారులు నిమ్మకు నీరుఎత్త నట్టు ఉన్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. నందవరం మండలంలోని పత్తి కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న నిలువు దోపిడీని అరికట్టాల్సిన బాధ్యత ఏ శాఖ అధికారులు తీసుకోకపోవడంతో రైతన్నలు తమ పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడమే కాక, తూకాల్లో మోసాలు జరుగుతున్న ఎవరికి చెప్పుకోవాలన్న దాంతో మదన పడుతున్నారు. రోజుకు లక్షల వ్యాపారం చేసుకుంటూ ఆ పత్తి మిల్లర్ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమార్జనకు దారులు వేసుకున్నారు.. ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ అధికారులతో పాటు తూనికల శాఖ అధికారులు, ఆదాయపు పన్ను శాఖ అధికారులు నందవరం మండలం ముగతి పారిశ్రామిక వాడలో ఉన్న పత్తి మిల్లర్‌లతోపాటు పత్తి కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేయాల్సి ఉంటుందని,అలాంటి మిల్లర్లపై జిల్లా ఉన్నతాధికారుల చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

# ముస్లీం స్మశాన వాటికలో ముళ్ల పొదలను తొలగించాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని ముస్లీం స్మశాన వాటికలోని ముళ్ల పొదలను తొలగించాలని కోరుతూ గోనెగండ్ల ముస్లిం నాయకులు కాశీం వలి గురువారం ఎంపీడీవో మణిమ ంజరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంబంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబరు 198/ఏ లో ముస్లీంలకు స్మశాన వాటిక ఉంది. అయితే అందులో ముళ్ల పొదలు నిండి పోయాయని తెలిపారు. ఫిబ్రవరి నెల 3వ తేదిన పెద్దరాత్రి ఉంది కావున రాత్రి 12 గంటలకు గ్రామంలోని ముస్లీంలు స్మశాన వాటిక కు వెళ్లి ప్రార్థనలు చేస్తారు. ముళ్ల పొదలు ఉండటంతో ఇబ్బంది గా ఉంది. కావున అధికారులు స్పందించి ముళ్ల పొదలను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



ఎంపీడీవో కు వినతి పత్రం అందజేస్తున్న ముస్లిం నాయకులు

# పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆవోపా మహిళా విభాగ్ ఆధ్వర్యంలో మెగా సేవానిధి కార్యక్రమము చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం ఆవోప సేవాసదన్ లో కీర్తి శేషులు టంగుటూరు సుబ్బయ్య జ్ఞాపకార్థము వారి కుటుంబ సభ్యులు సునంద సత్యనారాయణ లు ఆవోప మహిళా విభాగ్ సేవానిధి కార్యక్రమంలో భాగంగా 120 మంది మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రూ. 30,000/- విలువ గల దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ప్రత్యేక అతిధులుగా ఏపీఎస్ఆర్టీసీ డిఎం ఏవి సుబ్రమణ్యం, మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి లు దాతలు టంగుటూరి సత్యనారాయణ సునంద దంపతులు వారి కుమార్తె స్వప్నిక మరియు ఆవోప మరియు ఆవోపా మహిళా విభాగ్ సభ్యులు హాజరు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆవోప అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, కార్యదర్శి గోవిందరాజు దాతలు వారి సేవ గుణం గురించి వివరించారు. ఏవి సుబ్రహ్మణ్యం, బాలస్వామి లు మాట్లాడుతూ తల్లిదండ్రులను గుర్తు ఉంచుకొని వారి యెడల గౌరవంతో పేదలకు ఇటువంటి సేవా కార్యక్రమం చేయడం చాలా గొప్ప విషయముగా అభివర్ణించడం జరిగింది.దాతలు సునంద సత్యనారాయణ దంపతులు మాట్లాడుతూ మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థము సేవా కార్యక్రమం చేయడము మాకు మా కుటుంబానికి చాలా తృప్తిని, సంతోషాన్ని ఇస్తుందని తెలియజేశారు.




దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# రహదారి భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)




ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. యువత రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకుని ఇతరులకు కూడా సందేశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి శాంత కుమారి, ఆర్అండ్‌బి ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, ఆర్టీఓ భరత్ చావన్, ఎంవిఐలు మల్లికార్జున మధుసూదన్, రవీంద్ర కుమార్, నాగరాజు నాయక్, ఎంవి సుధాకర్ రెడ్డి, ఏఎంవిఐలు బాబు కిషోర్, గణేష్ బాబుతో పాటు కార్పొరేటర్ పద్మలత తదితరులు పాల్గొన్నారు.

# హులికన్వి ప్రాజెక్టు నీటితో రైతులకు భరోసా

(మొదటి పేజీ తరువాయి)



ఈసందర్భంగా వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూపెద్దకడుబూరు మండల పరిధిలోని తుంగభద్ర దిగువ కాలవకిందసాగులో ఎనిమిది గ్రామాల్లోని రైతులు సాగులో ఉన్న మొక్కజొన్న, మిరప, వేరుశనగ పంటలకు అవసరమైన సాగునీటిని అందించేందుకు పులికనుమ ప్రాజెక్టు నుంచి ఈరోజు నీటిని విడు దల చేయడం జరిగిందని వారుతెలిపారు.అలాగే డిప్యూటీ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ నారాయణ మాట్లాడుతూ హులికన్వి ప్రాజెక్టు నుంచి సుమారుగా 2.000వేలు క్యూసెక్కులు సాగునీటిని తుంగభద్ర దిగు వ కాలువకు విడదలచేసి రైతులకళ్ళల్లో ఆనందోత్సాహాలు నెలకొం దనిఅంతేకాకుండా తుంగభద్ర దిగువ కాలువ పరిధిలోని దాదాపు గా8వేల ఎకరాలకుసాగునీరు అందించడం జరిగిందని రైతులుఈ నీటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని అయన రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జి. ఆర్ పి. డిఈ రామకృష్ణ. ఎఈ రవి ప్రసాద్. జెఈ రామకృష్ణ. ఎఇ సంజీవకుమార్. డిస్ట్రిబ్యూటరీ సంఘం అధ్యక్షులు. ఇ.సత్యన్న గౌడ్. ఆనంత శైనారెడిఢ. టీబీ ఎల్.ఎల్.ఎల్సీ చైర్మన్ టిప్పు సుల్తాన్. సూపర్ వైజర్లు పీరాసాహెబ్. ఓబులేసు,ఖాజా,వన్నూర్ స్వామి, లస్కర్ గులాం, అంజినయ్య ,పెద్ద కడబూరు మండల మాజీ అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న, మండల కన్వీనర్ బసలదొడ్డి మల్లికార్జున. ఉపాధ్యక్షులు నలమల విజయ్ కుమార్. సొసైటీ చైర్మన్లు నాడిగినేని అయ్యన్న, వెంకటపతిరాజు. అంజినయ్య నరసప్ప,క్లస్టర్ ఇంచార్జు జ్ఞానేష్, మురళి,కురువ మల్లికార్జున,కోస్గి వ్యవసాయా మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బొగ్గుల తిక్కన్న,బోగ్గుల నరసన్న. చిన్నతుంభళం వీరేష్. బాపులదొడ్డి నర్సిరెడ్డి హనుమంతు రెడ్డి,మొట్రు రామాంజి వివిధ గ్రామాల కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మచ్చలేని నాయకుడు చంద్రబాబు



(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబుపై అభిమానంతో బండ్ల గణేశ్ చేపట్టిన సంకల్ప యాత్ర గురువారం నంద్యాలకు చేరుకుంది. ఆయనకు నంద్యాలలో టీడీపీ రాష్ట్ర నాయకుడు ఫయాజ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గణేశ్ మాట్లాడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్ రూపకర్త చంద్రబాబు అన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అక్రమ కేసులతో ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఫయాజ్ మాట్లాడుతూ సంకల్ప యాత్ర విజయవంతం కావాలని కోరారు. బండ్ల గణేశ్‌కు సంపూర్ణ ఆరోగ్యంతో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్యామ్ సుందర్ లాల్, టీడీపీ అధికార ప్రతినిధి బింగుమళ్ళ శ్యామ్‌సుందర్ గుప్తా, నీటి సంఘం చైర్మెన్ చాబోలు ఇలియాస్, రామకృష్ణ, నాయుడు తదితరులు ఉన్నారు.

# నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కమిటీ ఎన్నిక

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ఆదోని తాలుక ప్రభుత్వ నాల్గవ తరగతి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం పట్టణలలోని ఆంధ్రప్రదేశ్ నాన్ గేజిటెడ్, గెజిటెడ్ అధికారులు ఏపి ఏన్జీఓ కార్యాలయంలో ఏపి ఎన్జీఓ జిల్లా కార్యదర్శి మహ్మద్, అసొసియేషన్ అధ్యక్షుడు మజీద్, ఆదోని తాలుక అధ్యక్షురాలు ఉషారాణి సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా మంజునాథ్, సహాయ ఎన్నికల పరిశీలకుడిగా బోడ బండ బోయ నాగేంద్రప్ప వ్యవహరించారు. ఎన్నికలు ప్రశాంతంగా ఏకగ్రీవంగా ముగిసాయి. ఆదోని తాలుక అధ్యక్షులుగా కరుణాకర్, తాలుక కార్యదర్శిగా రవి కుమార్, ఆర్థిక కార్యదర్శిగా ప్రభుదాస్, ఉపాధ్యక్షులుగా జయరాం, ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శిగా రాధ, నజీర్‌లను ఎన్నుకున్నారు. ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి మహ్మద్ మాట్లాడుతూ, ఆదోని తాలుకాలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఆదోని తాలుక అధ్యక్షుడు కరుణాకర్ మాట్లా డుతూ, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అభివృద్ధితోపాటు ఉద్యోగుల హక్కుల సాధనకు కృషి చేస్తానన్నారు.

# సద్గురు అరుఢాజ్యోతి శాంతాశ్రమ ఉత్సవాలు

**– మూడురోజులపాటు పూజ కార్యక్రమాలు– ప్రముఖ పీఠాధిపతులు రాక**






పూజలందుకుంటున్న సిద్ధారూఢ మహాస్వాములు, ఉత్సవాలకు ముస్తాబైన శాంతాశ్రమం

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో వెలసిన శ్రీశ్రీసద్గురు సిద్ధారూఢ మహాస్వాముల అరుఢాజ్యోతి శాంతాశ్రమం ఉత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభం అవుతాయి. ఈ ఉత్సవాలు మూడురోజులపాటు నిర్వహించడం జరుగుతుందని సద్గురు అరుఢాజ్యోతి ఆశ్రమ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం నుండి ఆదివారం వరకు ప్రముఖ పీఠాధిపతులు ఆధ్యాత్మికతపై ప్రవచనాలను, సూచనలను చేపట్టడం జరుగుతుంది. ఆదివారం కాశీ విశ్వనాథ్ మందిర నూతన గోపుర నిర్మాణం, సీతారామ దేవాలయంతో పాటు కలశ ప్రతిష్టాపన, పరమపూజ్య సద్గురు అభినవ సిద్ధారూఢ స్వాములవారి చేతులుమీదుగా ఈకార్యక్రమంచేపడుతు న్నామన్నారు. అనంతరం సాయంత్రం స్వామివారి రథోత్సవం చేపట్ట డం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సద్గురు కరిబసవరాజేంద్ర మహాస్వాములు, సద్గురు శ్రీఅన్యాక్తనందసరస్వతిస్వాములు, శ్రీసిద్దా రూఢ శరణరు స్వాములు, మాంతేష్‌స్వాములు, శివరామానందభార తి, గురు చరణానందగిరిమాతాజీ, శివానందస్వాములు పాల్గొని ఆశ్రమంలో ప్రత్యేక పూజలు చేపట్టి ఆధ్యాత్మికతపై మాట్లాడడం జరుగుతుందన్నారు. మూడురోజులపాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది.

# వైసీపీ నాయకులు చేసిన మహా కుంభకోణం బట్టబయలైంది..!

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ జరిగిందని సిట్ నివేదిక స్పష్టంగా నిర్ధారించడంతో, వైకాపా నాయకులు చేసిన మహా కుంభకోణం బట్టబయలైంది టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ల చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్ లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని అన్నమయ్య సర్కిల్‌లోని శ్రీ వెంకటసాయి దేవాలయానికి నాయకులు, మహిళలతో కలిసి ర్యాలీగా వెళ్లి స్థానిక భక్తులు, పూజారులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి, ఈ కుంభకోణాన్ని తీవ్రంగాఖండించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూపాలులేకుండానెయ్యి తయారు చేయడం, నెయ్యిలో కల్తీ చేయడం, ఆ కల్తీ



నెయ్యితోనే స్వామివారిప్రసాదాలు తయారు చేసిన విషయం సిట్ దర్యాప్తు, చార్జిషీట్ల ద్వారా పూర్తిగా బట్టబయలైందన్నారు. వైసీపీ పాలనలో టీటీడీ నిబంధనలకు తిలోదకాలుఇచ్చి, కల్తీకి రహదారి నిర్మించారని, విచిత్రమైన కంపెనీలకు ఎటువంటి సరైన విచారణ లేకుండా టెండర్లు కట్టబెట్టారని ఆరోపించారు. వైసీపీ పాలనలో మొత్తం 1.61కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా, అందులో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో 20.01 కోట్ల శ్రీవారి లడ్డూలు, ఇతర ప్రసాదాలు తయారు చేయడం మహాపాపమని అన్నారు. ఈ విషయంలో వైసీపీనాయకులు,మాజీముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఇప్పటికైనా కళ్లు తెరవాలని, ప్రజలు అన్నీ గమనించి వారిని 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. ఇప్పటికైనా కల్తీగాళ్లు తమ తప్పును గుర్తించి శ్రీవారిని క్షమాపణ కోరితే మంచిదని, లేకపోతే ఈ పాపానికి నిష్కృతి లేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ నాయకులు, మూడు మండలాలు, టౌన్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, ఏఎంసీ చైర్మన్, పిఏసీఎస్ సభ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, గ్రామ, వార్డు నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ జోనల్ ఇంచార్జి సన్నా రెడ్డి దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బనగానపల్లె పట్టణంలోని జి.ఎం.ఆర్ ఫంక్షన్‌హాల్ నందు గురువారంనాడు బనగానపల్లె అసెంబ్లీ కార్యవర్గ సమావేశం బిజేపి జిల్లా అద్యక్షుడు అభిరుచి మధు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాయలసీమ జోనల్ ఇంచార్జి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశ అభివృద్ధి భద్రత ఇలా అనేక విషయాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రయత్నం చేయాలని ప్రజా సమస్యలపై స్పందిస్తూ వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా బిజేపి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలన్నారు. నియోజకవర్గంలో బిజేపి బలపడానికి పలు అవకాశాలు ఉన్నాయని తప్పనిసరిగా బిజేపి నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి ప్రజల్లో మమేకమై ముందుకు నడవాలన్నారు. బిజేపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో బిజేపి బలపడటానికి ప్రతి ఒక బిజేపి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల



సమావేశంలో మాట్లాడుతున్న దయాకర్ రెడ్డి

ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని కచ్చితంగా మెజార్టీ స్థానాల్లో బిజేపి గెలుపు కోసం జిల్లా పార్టీ కృషి చేస్తుందన్నారు. బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ యాదవ్, బండి కిరన్, జిల్లా ఉపాద్య క్షులు కామిని, నిమ్మకాయల సుధాకర్, మం డల అధ్యక్షులు యాదగిరి, హరికృష్ణ గౌడ్, రవికుమార్, లోకేశ్వరరెడ్డి, శరత్‌చంద్ర కుమార్ పాల్గొన్నారు.

**పొదుపు సంఘాల కుటుంబాలకు**

## ఆర్థిక భరోసా ఇవ్వాలి

**-డిఆర్డిఏ పి.డి వైపి రమణ రెడ్డి**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** పొదుపు సంఘాలు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని అదిశగా ప్రణాళికలు రూపొందిచాలని వెలుగు సిబ్బందికి వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ రెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయాన్ని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ రమణారెడ్డి తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనిధి, ఉన్నతి లోన్ల వివరాలను, నెలవారి లక్ష్యాల పనితీరుపై అరా తీశారు. మండలంలోని 514 గ్రూపులకు బ్యాంకు లింకేజీ, మహిళల పొదుపు రుణాల కొరకు 39 కోట్ల రూపాయల మంజూరు, చెల్లింపుల వివరాలపై ఆరా తీశారు. పొదువు సంఘాలు డిజిటల్ లావాదేవీల పురోగతి సాధించాలని అదే విధంగా ఈ–నారీ కార్యక్రమం శిక్షణ కార్యక్రమాలపై అరా తీశారు.

## చెడు వ్యసనాలతో జీవితాలు నాశనం–ఎస్సై

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** చెడు వ్యసనాలతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని అందుకు యువత మత్తుపానీయలు,గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మండల ఎస్సై వేణుగోపాల రాజు సూచించారు. గురువారం మండల పరిధిలోని పోలకల్ ఉన్నత



పాఠశాల విద్యార్థులకు చెడువ్యాసనాలు,మత్తు పానీయలు,డ్రగ్స్, దుమపానం మరియు చట్టలపై అవగాహనా కల్పించారు. అదేవిదంగా యువత మంచి భవిష్యత్తుకై పోటీపడి చదుకోవాలని,ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని,మంచి మిత్రులు మంచి పుస్తకం లాంటి వారని,చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు.

**మహిళా మరియు సైబర్ నేరాలపై అవగాహన :** పోలకల్ గ్రామంలో గురువారం పాత బస్టాండ్ ప్రాంతంలో గ్రామస్థులకు మహిళా చట్టలు, సైబర్ నేరాల పై అవగాహనా కల్పించారు. అందులో భాగంగా మహిళా పట్ల అమర్యాదగా మాట్లాడిన మహిళాల ఆత్మ గౌరవనికి భంగం కలిగించిన అందుకు చాటపరమైన చర్యలు తీసుకుంటాని ఎస్సై తెలిపారు. అదే విదంగా సైబర్ నేరాల ఉచ్చులో చిక్కుకొవద్దని వ్యకిగత బ్యాంకు సమాచారం ఏటిఎం,పిన్ నంబర్, మరియు ఓటిపి, వంటి సమాచారం ఇతరులకు చెప్పారదని,అనధికారిక లింకులను అనుమతించ్చారాదని ఇటువంటి సైబర్ నేరాలపై అవగాహనా కలిగివుండాలని గ్రామస్థులకు ఎస్సై వేణుగోపాల రాజు సూచించారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం ..సీఐ యుగంధర్ బాబు



రక్తదానం చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి పార్వేట తిరుణాల సందర్భంగా గ్రామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్ బాబు, డాక్టర్ రామ గోపాల్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో దాదాపుగా 40 మంది యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని నంద్యాల బ్లడ్ సెంటర్ నిర్వాహకులు బ్లడ్ అచ్చు అందజేశారు. కార్యక్రమంలో బ్లడ్ అచ్చు,మనోహర్ ఆచారి, చంద్రసేన, చిరంజీవి, శ్రీకాంత్, రమణ గ్రామ యువకులు, పాల్గొన్నారు.

# ధార్మికతపై దాడి చేసిన వైసీపీ

**-నాటి ప్రభుత్వానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ**



**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** శ్రీవారి తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న విషయం సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో ఏర్పాటైన సిట్ దర్యాప్తు సంస్థ స్పష్టంగా తేల్చి చెప్పిందని ఇది జగన్ ప్రభుత్వానికి చెప్ప పెట్టులాంటిదని, ధార్మికతపై దాడి చేసిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు కూడా బుద్ధి చెప్పారని టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు తెలిపారు. గురువారం తుగ్గలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇది కేవలం ఒక నాణ్యత లోపం కాదని, ఇది హిందూ మతంపై జరిగిన నీచమైన దాడి అని తీవ్రంగా మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు జగన్ మోహన్ రెడ్డి పాలనలో తిరుమల లడ్డూ ప్రసాదంలో సరైన నెయ్యి వాసన కూడా రావడం లేదని భక్తులు అప్పుడే ఆవేదన వ్యక్తం చేశారని గుర్తు చేశారు. ఆ రోజునే టీడీపీ ఈ అంశంపై అనుమానాలు వ్యక్తం చేసినా, వైసీపీ నాయకులు బుకాయించారని విమర్శించారు. ఈ రోజు సుప్రీం కోర్టు పర్యవేక్షణలోని సిట్ దర్యాప్తులో లడ్డూ తయారీలో వాడింది అసలు నెయ్యే కాదని తేల్చి చెప్పిందన్నారు. జగన్ మోహన్‌రెడ్డి పాలనమొత్తం అవినీతి,అక్రమాలు, దౌర్జన్యాలతో నిండిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గిరిగేట్ల బోలా మల్లికార్జున, బోలా రంగస్వామి, సత్య ప్రకాష్, ఎద్దుల దొడ్డి రామనాథ్ రవికుమార్, విశ్వనాథ్, కొత్తూరు చంద్రమోహన్, ఎడవలి తిమ్మప్ప, రాతన మైరాముడు, పగిడిరాయి రాము, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో వినయం కీలకం– మేనేజర్ చిన్న రాముడు



దస్త్రాలను పరిశీలిస్తున్న మేనేజర్ చిన్న రాముడు

**కర్నూలు (కేఎంసీ), మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థకు వచ్చే ప్రజలతో వినయంగా వ్యవహరించడం, ప్రతి దరఖాస్తును సహనంతో పరిశీలించడం అత్యంత కీలకమని నగరపాలక సంస్థ మేనేజర్ చిన్న రాముడు అన్నారు. గురువారం నగరపాలక కార్యాలయంలో జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీ విభాగాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, పలు దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించడంతో పాటు విధి వేళల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. నగరపాలక సంస్థకు మంచి పేరు తీసుకొచ్చేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.

# పట్టపగలే దొంగతనం

**:– తల్లీ, కూతురిని నెట్టేసి దుండగులు పరార్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని విజయలక్ష్మి నగర్‌లో పట్టపగలే దొంగతనం జరిగింది. మద్దిలేటి, లక్ష్మీదేవి దంపతులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లి, తిరిగి రాగా ఇంటి తాళం పగలగొట్టి లోపల దొంగతనం జరుగుతుండటం గమనించారు. ఇంటి లోపల నుంచి బయటకు వచ్చిన దుండగులు తల్లీ, కూతురుని నెట్టేసి బైక్‌లపై పరారయ్యారు. ఈ ఘటనలో లక్ష్మీదేవికి గాయాలయ్యాయి. దుండగులు సుమారు 13తులాల బంగారు నగలు అపహరించినట్లు సమాచారం. ఈ మేరకు 4వ పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యవసాయంలో కెపాసిటీ బిల్డింగ్ పై శిక్షణ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** వ్యవసాయంలో కెపాసిటీ బిల్డింగ్ పై ఒక రోజు శిక్షణా కార్యక్రమం గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ మద్దిలేటి, ఏడిఏ చెన్నయ్య, లు అవగాహన కల్పించారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటల గురించి, వాటి నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆళ్లగడ్డ ఏడిఏ విజయ శేఖర్ , ఏవోలు కిషోర్ కుమార్ రెడ్డి, సుమతి, సుధాకర్, రంగ నేతాజీ, స్వప్నిక తో పాటు ఎంపీఈవోలు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, వీహెచ్‌ఏలు పాల్గొన్నారు.




శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వనరుల కేంద్రం డిడిఏ మద్దిలేటి తదితరులు

సూర్య www.suryaa.com



# కాల్వ బుగ్గ బ్రహ్మోత్సవాలను సమిష్టిగా విజయవంతం చేద్దాం

– ఏర్పాట్లపై సమీక్ష చేసి ఎమ్మెల్యే గౌరు చరిత



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కాల్వబుగ్గలో వెలసిన శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను సమిష్టిగా విజయవంతం చేయాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, తితిదే పాలక మండలి సభ్యులు మల్లెల రాజశేఖర్‌లు పిలుపునిచ్చారు. గురువారం దేవాలయంలో అధికారులు, కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్చి 14 నుంచి 19వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, మరుగుదొడ్లు, శానిటేషన్, వైద్య శిబిరాలు, ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా వేల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దేవాలయ అభివృద్ధికి ఇప్పటికే రూ.45లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తయిందని, మరిన్ని అభివృద్ధి పనుల కోసం రూ.5కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం దేవాలయాల పవిత్రతను కాపాడలేదని విమర్శించారు. అనంతరం ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్‌లు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మీనిగ గోవిందరెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు నాగిరెడ్డి, నాయకులు రాంభూపాల్ రెడ్డి, సహకార సంఘాల చైర్మన్లు సుధాకర్ రెడ్డి, సుధాకర్ రావు, తహశీల్దార్ విద్యాసాగర్, ఎంపిడిఓ నాగ అనసూయ, ఎస్ఐ సునీల్ కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్ ఏఈలు, దేవాలయ ఈఓ మద్దిలేటి, దేవాలయ పాలక మండలి చైర్మన్ నారాయణ, కమిటీ సభ్యులు, నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి, విజయుడు, పెద్ద స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ – 2లో ఎ.ఎస్.ఒగా ఉద్యోగం సాధించిన లింగూట్ల నేహ

**దొర్నిపాడుమేజర్,న్యూస్‌:** మండల పరిధిలోని చాకరాజువేముల గ్రామానికి చెందిన లింగూట్ల రమణయ్య జయప్రదల కూతురు అయినటువంటి లింగూట్ల నేహ గ్రూప్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఎ.ఎస్.ఒగా ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లింగూట్ల నేహ మాట్లాడుతూ తనను ఈ స్థాయికి చేర్చిన తల్లిదండ్రులకు ఎల్లప్పుడు తోడుగా ఉంటానని ఆమె తెలిపారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకుడు అడ్వకేట్ కాకర్ల రమేష్ చౌదరి, కాకర్ల



ఎ.ఎస్.ఒగా ఉద్యోగం సాధించిన లింగూట్ల నేహ

శ్రీనివాసులు చౌదరి మాట్లాడుతూ తన మేనకోడలు లింగూట్ల నేహ గ్రూప్–2లో ఎ.ఎస్.ఒగా ఉద్యోగంసాధించడంపట్ల నేహకు అభినందనలు తెలిపారు. లింగూట్ల నేహ భవిష్యత్తులో సివిల్స్‌లో మంచి ర్యాంకు సాధించి తన మేనకోడలు నేహను ఐ.ఎ.ఎస్‌గా చూడాలన్నదే తమ కల అని వారు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కె.సి డిస్ట్రిబ్యూటరీ కమిటి ఉపాధ్యక్షుడు లింగూట్ల నాయుడు అరుణ దంపతులు మాట్లాడుతూ లింగూట్ల నేహ గ్రూప్–2లో విజయం సాధించడం పట్ల చిన్నమ్మ, బాబాలు చాలా ఆనందంగాఉందన్నారు. అనంతరం తల్లిదండ్రులు రమణయ్య, జయప్రదలు మాట్లాడుతూ లింగూట్ల నేహ ప్రాథమి విద్య పెండేకంటి పబ్లిక్ స్కూల్ నందు, 5 నుండి 10వ తరగతి ఆలంపూర్ మౌంటేశ్వరీ స్కూల్, ఇంటర్మీడియట్ విజయవాడ చైతన్య కాలేజిలో చదివిందని అనంతరం ఉన్నత విద్య డాక్టర్ బిడిఎస్ తిరుపతిలో పూర్తి చేసిందన్నారు. తమ కూతురు గ్రూప్–2 విజయం సాధించడంపట్ల ఆనందంగా ఉందని తన కూతురుకు కృతజ్ఞతలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెల్పుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగూట్ల నేహ, రమణయ్య, జయప్రద, కె.సి డిస్ట్రిబ్యూటరీ ఉపాధ్యక్షుడు లింగూట్ల నాయుడు ,అరుణ , కాకర్ల రమేష్ చౌదరి, కాకర్ల శ్రీనివాస్ చౌదరి, క్రిష్ణా రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పనితీరుపై సంతృప్తితో టిడిపిలో చేరిక

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృ ద్ధి, సంక్షేమ పథకాల అమలుపై, డోన్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్శితులై వైయస్‌ఆర్‌సిపిని వీడి తెలుగుదేశం పార్టీలో డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి సమక్షంలో సీనియర్ టిడిపి నాయకులు ఎర్రగుంట్లపల్లె బత్తుల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎస్.రంగాపురం గ్రామానికి చెందిన దాదాపు 30 కుటుంబాలు టిడిపి కండువాలను



టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కోట్ల

కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల నూతనంగా పార్టీలో చేరిన గ్రామస్తులకు కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై నమ్మకంతోనే ప్రజలు పార్టీలో చేరుతున్నారని, పార్టీని నమ్మిన ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తామన్నారు. వైకాపా నుండి టిడిపిలో చేరిన వారిలో వార్డు మెంబర్ మరమేసి వసంత్, మన్నెపు నాగరాజు, దేవగుంట వెంకటేష్, బండమీది హరికృష్ణ, మరమేసి మల్లికార్జున, దేవగిరి శ్రీను, దేవగిరి వెంకటరాముడు తదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ధ్యేయం..పత్తికొండ ఎమ్మెల్యే

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే తమ ధ్యేయమని తమ కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంబాబు అన్నారు.మండల పరిధిలోని అమక తాడు గ్రామంలో మన ఊరు–మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి ఆరా తాశారు.అలాగే గ్రామంలో మొత్తం మీద 29 దరఖాస్తులు అందాయని ఆయన తెలిపారు.అంతకు ముందుగా ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ ఆలంకొండ ఎస్.కె.నబీసాహెబ్,టీడీపీ నాయకులు అమకతాడు వీరభద్రుడు,రాష్ట్ర సగర సంఘం డైరెక్టర్ ఎల్.వి.ప్రసాద్ సీనియర్ నాయకులు కటారుకొండ మద్రిశ్రీరాములు,మండల టీడీపీ అధ్యక్షులు పి.దామోదర్ నయుడు,నాయకులు యూ.గురుస్వామి,బి.సుధాకర్, బోయబొంతి రాళ్ళ రఫి,కర్లకుంట టి.రామకృష్ణ ఇంకా పలువురు నాయకులు,కార్యకర్తలు,స్థానికులు పాల్గొన్నారు.

## నంద్యాల ఆణిముత్యం జాతీయ పవర్ లిఫ్టింగ్‌లో మెరిసింది



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల పట్టణానికి చెందిన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి పల్లవి జాతీయ స్థాయిలో మెరిసింది. హర్యానాలోని ఫరీదాబాద్‌లో నిర్వహించిన 34వ జాతీయ క్లాసిక్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె అద్భుత ప్రతిభ కనబరిచి రజత పతకాన్ని కైవసం చేసుకుంది. అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ అనుబంధ సంస్థ 'పవర్ లిఫ్టింగ్ ఇండియా' ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి.పతక విజేతకు ఘన సత్కారంజూనియర్ విభాగంలోని 43 కేజీల కేటగిరీలో ద్వితీయ స్థానం సాధించిన పల్లవిని నంద్యాల లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. స్థానిక క్రీడా సమాఖ్య కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ ఛైర్మన్ డాక్టర్ రవికృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్ ఆమెను శాలువా, జ్ఞాపికతో అభినందించారు.

**నంద్యాలకు గర్వకారణం :** ఈసందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ.. పల్లవి గతంలోనూ రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అనేక పతకాలు సాధించిందని కొనియాడారు. "నిరంతర సాధనతో జాతీయ స్థాయిలో పతకం సాధించడం నంద్యాలకే గర్వకారణం. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి, మా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుంది" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడుమహేష్ పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన శ్రీ మహా సుదర్శన మహా రుద్ర శత చండీ యాగ మహోత్సవం

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్:** పట్టణంలోని గాయత్రీ మాత ఆలయ ప్రాంగణంలో శ్రీమహా సుదర్శన మహారుద్ర శతచండీ యాగం మహోత్సవం ఘనంగా జరుగుతోంది. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా గురువారం మహాసుదర్శనసహిత గణపతి,రుద్ర, మేధా దక్షిణామూర్తి, మహా సరస్వతి హోమాలు వేదపండితులు దక్షిణామూర్తి,పట్టణ



తిలకించిన అహోబిలం ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలన్

బ్రాహ్మణ సంక్షేమ సంఘంఆధ్వర్యంలోనిర్వహించారు.ఈసందర్భంగా వేద పండితులు దక్షిణామూర్తి మాట్లాడుతూ సమస్తలోకకల్యాణార్ధంఈ యాగం నిర్వహించడం జరుగుతోందని విద్య ఉద్యోగ మానసిక ప్రశాంతత, సంతాన సద్బుద్ధి కోసం గురువారం హోమాలు నిర్వహించడం జరిగిందన్నారు.యాగ మహోత్సవాన్ని అహోబిలం ఆలయాల ప్రధాన అర్చకులు క్రీడాంబి వేణుగోపాలన్ తిలకించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో వేద పండితులు దక్షిణామూర్తి, పట్టణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తిలు స్వాగతం పలికి ఆయనను సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# డిగ్రీ 3, 5వ సెమిస్టర్ల ఫలితాలలో రావూస్ విద్యార్థుల జయభేరి

-పరీక్షలు ఏవైనా ఉత్తమ ఫలితాలు రావూస్ సొంతం - సీఈఓ తిరుమల రెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** పరీక్షలుఏవైనాఉత్తమఫలితాలు సాదించడం రావూస్ డిగ్రీ కళాశాల సొంతమని రావూస్ సీఈఓ తిరుమలరెడ్డి, సిఓఓ సుజనా రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల రాయలసీమ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ థర్డ్, ఫిఫ్త్ సెమిస్టర్ హానర్స్ కోర్స్ ఫలితాలలో పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు విజయదుందుభి మోగించారు. అలాగే ఎమ్మిగనూరు టౌన్ టాపర్లుగా ప్రతిభ చాటారు. డిగ్రీ థర్డ్ సెమిస్టర్ బిఎస్సీ జువాలజీ గ్రూపులో ఎస్.మహమ్మద్ హర్షద్ 9.13, అలాగే ఫిఫ్త్ సెమిస్టర్ స్టాటిస్టిక్స్ హానర్స్ గ్రూపులో బి. సుకన్య 9.02 జిపిఏలతో మార్కులు సాధించి టౌన్ టాపర్లుగా నిలిచారు. అంతేగాక డిగ్రీ ఫిఫ్త్ సెమిస్టర్ హానర్స్ కోర్స్ లలో బిఎస్సీ స్టాటిస్టిక్స్ హానర్స్ గ్రూప్ లో జి.స్వప్న 8.83, పి.హుస్సేన్బి 8.69, బిఎస్సీ బోటనీ హానర్స్ గ్రూపులో ఎన్. నస్రాబేగం 8.86. ఎస్.ఫరహీన్ 8.77, జి.ఐషా సిద్దిక్ 8.71, బిఎస్సీ జువాలజీ హానర్స్ గ్రూప్ లో కె.పవన్ శ్రీ 8.83, ఎస్. సతీష్ 8.42,బి.శివ కుమార్ 7.98, బిఎస్సీ కంప్యూటర్ సైన్స్ హానర్స్ గ్రూప్ లో ఎస్. అఫ్రీన్ భాను 7.98, ఎస్. నవదీప్ 7.71, కె రేష్మ 7.70, బిఎస్సీ మ్యాథమెటిక్స్ హానర్స్ గ్రూప్‌లోథైసన్ 8.08, ఎన్.రీహన బీఎస్సీ ఫిజిక్స్ హానర్స్ గ్రూపులో బి.మానస 8.43, కె.తిరుమల శ్రీ 8.16, కె. రమ్యశ్రీ 7.40, బికామ్ హానర్స్ గ్రూప్ లో ఎన్. నిహర్షిత 8.73 ఎస్.నఫీయభాను 8.56, టి.ఉమర్ 8.30, బిఏ పొలిటికల్ సైన్స్ హానర్స్ గ్రూప్ లో ఎస్. హుమేహని 8.14, కె. మహమ్మద్ జయిద్ 8.12, కె. మహమ్మద్ కలీద్ 7.85, బిఏ ఎకనామిక్స్ హానర్స్ గ్రూప్ లో బి. అరవింద్ 7.94, కె.సురేంద్ర 7.69, బి.తిరుమలేశు 7.40, బిఏ స్పెషల్ తెలుగు హానర్స్ గ్రూప్ లో కె. ముంతాజ్ బేగం 7.83, టి. దివాకర్ 7.72, బిఏ హిస్టరీ హానర్స్ గ్రూప్ లో ఎస్. ఐషా 7.77, ఎన్. బుషీరా 7.63, కె.తేజస్విని 7.62, జిపిఏ మార్కులతో కళాశాల గ్రూప్ టాపర్లుగా విజేతలుగా నిలిచారు. అలాగే థర్డ్ సెమిస్టరు ఫలితాలలో బిఎస్సీ కంప్యూటర్ సైన్స్ హానర్స్ గ్రూపులో ఎస్.నుజదబి 8.69, ఎస్.మహమ్మద్ కైఫ్ 8.23, బి.కవిత 8.01 బిఎస్సీ జువాలజీ హానర్స్ గ్రూప్ లో కె.హేమంత్ కుమార్ 8.93,స్వాతి 8.93, మదీనా 8.76 ,బిఎస్సీ బోటనీ హానర్స్ గ్రూపులో వి.లోకేశ్వరి 8.22, బి. రాజశేఖర్ 8.02,వి. కిరణ్ కుమార్ 7.23, బికామ్ హానర్స్ గ్రూప్ లో ఎస్. షహీదా 8.84, విజయశ్రీ 8.17, బి. శ్రీజ 7.98, బిబిఏ హానర్స్ గ్రూప్ లో ఎస్.రోషిని 8.08,ఎస్. ఐషా భాను 8.03,చిన్న నరసప్ప 7.93, బిఏ పొలిటికల్ సైన్స్ హానర్స్ గ్రూప్ లో ఎస్.సమ్రీన్ 7.25,కెఎం, హుసేన్ 7.23 బి.మీనాక్షి 7.10, బిఏ హిస్టరీ హానర్స్ గ్రూప్ లో బి.నందిని7.57, బి.సమీరా7.37, బిఏ స్పెషల్ తెలుగు హానర్స్ గ్రూప్ లో బి.జయశ్రీ 7.15 జి. నాగవేణి 7.01,ఎస్. కల్పన 6.96, జీపీఏలతో గ్రూప్ టాపర్లుగా నిలిచారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఇర్ఫాన్, ప్రోగ్రామ్ ఇన్చార్జి విజయ్ కుమార్,ప్రెస్ ఇంచార్జి పాల్ రాజ్, నోడల్ ఆఫీసర్ శృతి ప్రియా, సీనియర్ అద్యాపకులు వెంకటేష్, గోరంట్ల, నరసింహులు, విజయరాజ్, నూరిల్లా, సోమేష్, వీరేష్, సురేఖ, హరిణి, ధనుంజయ, గోవిందు ప్రత్యేకంగా అభినందించారు.



# అభివృద్ధితో పాటు సౌకర్యార్థం పని చేయాలి

**- కూటమి ప్రభుత్వం వచ్చాక 3 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయి**

**- అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు- కమీషనర్ గంగిరెడ్డి**


కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న సభ్యులు


మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి

**ఎమ్మిగనూరుటౌన్,మేజర్ న్యూస్:** పట్టణంలోని కోతుల బావి ప్రాతంలో పాత ఆంజనేయ స్వామిగుడి ఉందని,రోడ్డు వెడల్పు అభివృద్ధి పేరుతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కౌన్సిలర్ నాగేశప్ప కోరారు. గురువారం ఎమ్మిగనూరు పురపాలక సంఘం సాధారణ సమావేశం ఛైర్మన్ డాక్టర్ కె.యస్ రఘు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా మాజీ కౌన్సిలర్ పంపణ్ణ మృతికి సంతాపం తెలిపారు. అనంతరం వైస్ చైర్మన్ నజీర్ మాట్లాడుతూ అంజెండా అంశాలుఅన్నిఆమోదించారు. పట్టణంలోని మిలటరీ కాలనీ సర్వే 574/1 లోని ప్లాట్ నెం. 13,16 స్థలాన్ని పిట్ట జ్యోతి, రత్నమ్మల స్థలాన్ని ఆక్రమణదారు అక్రమంగా చొరబడమే కాకుండా సర్వే నెం. 575 మార్పు చెందిందని అధికార్లు సూచించడం తగదన్నారు. ఇందులో పురపాలక సంఘం నిర్మాణ అనుమతులు ఇచ్చిందన్నారు. కావున పురపాలక సంఘం సర్వేయర్ ద్వారా బాదితులకు న్యాయం చేయాలనీ అవసరమైతే కౌన్సిల్ మొత్తం వారికి అండగా నిలవాలన్నారు. కౌన్సిలర్ దయాసాగర్ దీనిని సమర్థించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక రాబోవు సబే బరాత్ కు ఖబరస్తాన్ ప్రాంతం వీధి లైట్లు వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అలాగే 14వ కౌన్సిలర్ ఖాసీం బేగ్ మాట్లాడుతూ గుడురు రోడ్డు లోని ఇమామే ఆజం మసీదు వద్ద రోడ్డు మంజూరు అయినప్పటికీ కాంట్రాక్టర్ వేయడం లేదని, అతని స్థానంలో వేరే వారికి ఏర్పాటుచేసి పూర్తి చేయాలని కోరారు. అందుకు కమిషనర్ గంగిరెడ్డి సమాధానం ఇస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దాదాపు రూ. 3 కోట్ల రూపాయలు ఖర్చుచేసి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. త్వరలో అర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ పథకం ద్వారా పట్టణంలోని అన్ని వార్డుల్లో మురుగు నీటి కాల్వల ఏర్పాటు చేసే ప్రణాళికతో ముందుకు సాగుతామన్నారు. ఈసమావేశంలో డీఈఈ నీరజ, రాజు నాయక్, ఆర్వో అస్లాం, టౌన్ ప్లానింగ్ అధికారి రాజేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, అకౌంట్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి తయారు చేసిన వైసిపి నాయకులను వెంటనే అరెస్టు చేయాలి

**– నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పాలకవీటి విజయ కుమార్**


మాట్లాడుతున్న డైరెక్టర్ పాలకవీటి విజయ కుమార్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కల్తీ నెయ్యి వ్యవహారంలో సిట్ విచారణలో కల్తీ నెయ్యి లడ్డూలను తయారు చేయడం జరిగిందని తీర్మాణించడం జరిగిందని, హిందువుల మనోభావాలతో ఆడుకున్న వైకాపా నాయకులను వెంటనే అరెస్టు చేయాలని నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పాలకవీటి విజయ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ గతంలో తెదేపా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లడ్డూలో కల్తీ జరిగిందని అనుమానం వ్యక్తం చేయడం జరిగిందని, ఇప్పుడు సిట్ విచారణలో కల్తీ నెయ్యి ఉపయోగించి శ్రీవారికి నైవేద్యం పెట్టారని ఒక్క చుక్క పాలు లేకుండానే రసాయనాలతో నెయ్యిని తయారు చేసి లడ్డూలలో కలిపి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని వారిని ఆ వెంకటేశ్వర స్వామి ఊరికే వదలడని, వారు తగిన శిక్ష అనుభవిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలు, రామచంద్ర, శ్రీనివాసులు, గోవిందు పాల్గొన్నారు.

## ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు



భీష్మ ఏకాదశి వేడుకలో పాల్గొన్న గంగపుత్రులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గంగమ్మ దేవాలయం, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయాలలో గురువారం భీష్మ ఏకాదశి వేడుకలను గంగపుత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల్లో నిర్వహించిన భీష్మ ఏకాదశి ప్రత్యేక పూజలలో భక్తులు, గంగపుత్రులు అధిక సంఖ్యలో పాల్గొని స్వాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భీష్ముడి గొప్పదనాన్ని, ఆయన చేసిన త్యాగాన్ని వివరించారు. అదేవిధంగా శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని నిర్వహకులు భక్తుల సమక్షంలో సహస్రనామ పారాయణం చేశారు. అదేవిధంగా భీష్మ ఏకాదశి వేడుకలకు తరలివచ్చిన భక్తులకు నిర్వహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలలో యార్లపాటి శ్రీధర్‌శర్మ, వెంగళరెడ్డి, హరిసింహనాయుడు, వెల్దుర్తి కెవిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ మధు, వాల్మీకి సేవా సంఘం అధ్యక్షులు గోపినాథ్‌నాయుడు, వైద్యం రామానాయుడు, జిల్లె బుడకల జనార్ధన్, ఏకల్ సంచ్ ప్రముఖ్ సత్యం, సుధాకర్, చెంచయ్యస్వామి, ఆటో రామకృష్ణ, గంగపుత్రులు, భక్తులు పాల్గొన్నారు.

# అహ్లాదకరం శ్రీ సిద్దేశ్వరస్వామి లంకాదహనం

**★ హజరైన అశేషభక్తజనం**


విద్యుత్ కాంతులతో సిద్దేశ్వరస్వామి దేవాలయం


ఆకట్టుకున్న పాము ఆకృతి

**హొళగుంద,మేజర్‌న్యూస్:** అహ్లాదకరం.. కమనీయంగా శ్రీ సిద్దేశ్వర స్వామి లంకాదహన కార్యక్రమం గురవారం సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో అశేష భక్తజనుల మధ్యజరగింది.స్వామి వారి ఉత్సవాల్లో భాగంగా దేవాలయ ప్రాంగణంలో ఆలయ నిర్వహకులు పంపనగౌడ, సోదరుడు శివనగౌడ ఏర్పాటు చేసిన వివిధ ఆకృతిల బాణాలను కాల్చాడంతో దేవాలయ ప్రాంగణంలో భక్తులకు కనువిందు కలిగింది. దేవాలయంలో కొలువైన స్వామి వారికి ప్రత్యేకంగా పూజలను చేసి పల్లకోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రాంగణంలో ఔట్లు,చిచ్చు బుడ్డిలు,భూచక్రాలు రంగుల టపాసాలు,పాము ఆఖృతి,పూల చెట్ల ఆకృతి వివిధ రకాల ఆకృతి భాణాలను కాల్చుతుంటే చిన్నారులు, పెద్దలు కేకలు వేస్తు తినంబండారాలను తింటు లంకాదహనాన్ని ఆసక్తిగా తిలకించారు. భక్తులు మండలం నుండి కాకుండా కర్ణాటక ప్రాంతాల నుండి వేల సంఖ్యలో హజర్ కావడంతో దేవాలయ కొండ పరిసర ప్రాంతం తేరు బజార్ కిక్కరించింది. రోడ్డు మార్గంలో ట్రాక్టర్లు,కార్లు,వెూటార్ బైక్‌లు అడ్డదిడ్డంగా నిలబడడంతో కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది.జాతర సందడి నెలకొంది.ఉత్సవాల సందర్భంగా కన్నడ సామాజిక నాటక ప్రదర్శన,సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా జరిగాయి.వివిధ రాజకీయ పార్టీల నాయకులు హజరై స్వామి వారికి పూజలను చెయించి లంకాదహన కార్యక్రమాన్ని ఆసక్తి తిలకించారు. లంకాదహన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బంధోబస్తును నిర్వహించారు.

## ప్రతి గ్రామంలో మౌళిక సదుపాయాలు కల్పించడమే కూటమి లక్ష్యం

**ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**


గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని యాపదిన్నె గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట్ల పాల్గొని ప్రజలతో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాల ను అమలు చేస్తున్నామన్నారు. యాపదిన్నె గ్రామంలో రహదారుల అభివృద్ధి, త్రాగునీటి సమస్య పరిష్కారం, నూతన పించన్, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాల మెరుగుదల, పాఠశాలలు, విద్యా సంస్థల అభివృద్ధి అంశాలపై గ్రామస్తులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, యాపదిన్నె గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఒంగోలు జాతి ఎడ్ల ప్రదర్శన

**ప్రారంభించిన డాక్టర్ దారా సుధీర్**

**-బరక సంజీవరాయ స్వామి తిరుణాలలో ఎడ్ల బల ప్రదర్శన**

**ఫోటో రైట్ అప్. బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న దారా సుధీర్**



**మిడుతూరు మేజర్ న్యూస్:** మిడుతూరు మండల పరిధిలోని రోళ్ళపాడు గ్రామంలో శ్రీ బరక సంజీవరాయ స్వామి తిరుణాల సందర్భంగా రాష్ట్రస్థాయి ఒంగోలు జాతిరెండు పళ్ళ ఎద్దుల పోటీలు నందికొట్కూరు నియోజకవర్గంవైఎస్ఆర్సిపి సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్ అట్టహాసంగా ప్రారంభించారు రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి.ఎద్దుల పోటీల ముఖ్య అతిథులుగా హాజరై ఎద్దుల బల ప్రదర్శనను ప్రత్యక్షంగా వీక్షించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఒంగోలు జాతి ఎద్దుల సంరక్షణ బాధ్యత అందరి పైన ఉందని పసుపు పూసిన రైతులకు పినివారంగా మారిందని ఈ జాతి అంతరించి అంతరించిపోకుండా పశువులను పోషించాలని ఈ ఎద్దులను బల ప్రదర్శన నిర్వహించడం అందరికీ ఆనందంగా ఉందన్నారు.ఈ పోటీల్లో 28 జతల వృషభలు పాల్గొన్నాయని ఆలయ ధర్మకర్త పేరెడ్డి మురళీమోహన్ రెడ్డి అన్నారు.గెలుపొందున వృషభ రాజుల యజమానులకు నగదును డాక్టర్ సుధీర్ మరియు మురళీమోహన్ రెడ్డి అందజేశారు.తర్వాత డాక్టర్ సుదీర్ ను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ సుధీర్ స్వగృహంలో డాక్టర్ సుధీర్ జన్మదిన సందర్భంగా భారీ కార్యకర్తల సమక్షంలో కేకును కట్ చేశారు.ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వర్ రెడ్డి,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డియాట ఓబులేష్,మన్సూర్, చింతలపల్లి మల్లేశ్వర్ రెడ్డి,రమణ,లడ్డు,చరణ్ తేజ తదితరులు కార్యకర్తలు నాయకులు భక్తులుపాల్గొన్నారు.

## కట్టడాలను కూల్చి వేసిన వారిని సస్పెండ్ చేయాలి



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** శ్రీశైలంలోని అఖిల భారతీయ బ్రాహ్మణ కరివేన నిత్యాన్నదాన సత్రానికి 120ఏళ్ల చరిత్ర కలదని, కరివేన సత్రం కట్టడాలను అర్ధాంతరంగా కూల్చివేసిన వారిని సస్పెండ్ చేయాలని ఏపి బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర మాజీ అధ్యక్షులు వెంకట రామరాజు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ శ్రీశైలంలో ప్రతిరోజు యాత్రికులకు అన్నదానం చేస్తూ అన్నపూర్ణ మాతగా వెలసిందన్నారు. 70సం॥ల క్రితం నుండి అన్నదాన భవనం, వేద పాఠశాల, శివాలయం, గోశాల నిర్వహిస్తున్నారని, భవనం శిథిలావస్థలో ఉన్నందున తొలగించడం జరిగిందని, కొత్త వేద పాఠశాల, శివాలయం, అన్నదాన భవనం నిర్మాణానికి దేవస్థానం అనుమతి అభ్యర్థించి కోరారని తెలిపారు. వారు నంది సర్కిల్‌లో కరివేన స్థలంలో 20సెంట్లు తీసుకుని కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వగా, కాపౌండ్ వాల్ నిర్మించగా, కన్‌స్ట్రక్షన్ పర్మిషన్ ఇస్తామని తెలిపారన్నారు. బుధవారం కమిటీ సభ్యులు విజయవాడలో కమీషనర్ ఎండోమెంట్ విజయవాడ వారిని కలిసి రిప్రజెంటేషన్ ఇచ్చి వివరించగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అంతలోనే అకస్మాత్తుగా గురువారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ ప్రొక్లెయిన్ తీసుకొచ్చి ఎటువంటి నోటీసు లేకుండా, కనీసం వారికి సమాచారం ఇవ్వకుండా సత్రం కాంపౌండ్ వాల్‌ను పడగొట్టారని దీనిపైన బ్రాహ్మణ జాతి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని ఆయన కోరారు.

# సిగ్నల్స్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం

**ఆదోని, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని భీమాస్ సర్కిల్ సమీపంలో ట్రాఫీక్ సిగ్నల్స్‌ను రూ.35లక్షలతో ఎమ్మెల్యే పార్థసారథి ప్రారంభించడం హర్షించదగ్గ విషయమని మాజీ కౌన్సిలర్, ఇమామ్ ఖాసీం మాజీ అధ్యక్షుడు నథాడ్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ, ట్రాఫీక్ సిగ్నల్ ఏర్పాటుతో ట్రాఫీక్ సమస్య పరిష్కారమవుతుందన్నారు. ఇంకా రెండు చోట్ల సిగ్నల్స్ వేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ట్రాఫీక్ రద్దీ ఎక్కువగా ఉండడం వలన ట్రాఫీక్ సమస్య తీరుతుందని, ట్రాఫీక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు, మున్సిపల్ కమీషనర్ కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

### బిజినవేముల ప్రాథమిక పాఠశాలకు

## పూర్వ విద్యార్థుల చేయూత



సామగ్రిని అందజేస్తున్న దృశ్యం

**నందికొట్కూరు మేజర్‌న్యూస్ :** నందికొట్కూరు మండలం, బిజినవేముల గ్రామంలో ని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థులు, ఆపాఠశాలకు 50 వేల రూపాయల విలువైన సామాగ్రిని గ్రామ సర్పంచ్ రవి యాదవ్, గ్రామస్తుల సమక్షంలో ప్రధానోపాధ్యాయులు నాగ ప్రసాద్,పెరుమాళ్ళ రాజశేఖర్ లకు అందజేశారు. పూర్వ విద్యార్థులైన సిఐ హారూన్బాషా,ఎస్సై చంద్రశేఖర్, లెక్చరర్ మధుశేఖర్, టీచర్ మల్లేశ్వరి,పిడి చక్రపాణి, అన్నదాత ఫర్టిలైజర్స్ పిడి శేఖర్ యాదవ్, శ్రీరామ్ ఫైనాన్స్ మేనేజర్ వెంకటరమణ,నందికొట్కూరు సొసైటీ సి.ఈ.ఓ రబ్బానీ, మదీనా టైల్స్ అండ్ గ్రానైట్స్ ఆలీ భాషలు సహాయం అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికితమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పూర్వ విద్యార్థులను సమన్వయ పరిచేందుకు ఇదే పాఠశాల పూర్వవిద్యార్థి మురళి కృషి అభినందనీయం అన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కోట్ల

**బేతంచెర్ల మేజర్ న్యూస్:** సిఎం సహాయ నిధి పేదలకు వరమని డోన్ ఎమ్మెల్యే కోట్ల ప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. గురు వారం బేతంచెర్ల టిడిపి కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన 15 మంది బాధితులకు రూ.10,14 లక్షలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు సిఎం సహాయ నిధి చాలా ఉపయోగమని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బుగ్గన ప్రసన్నలక్ష్మి,మండల కన్వీనర్ ఉన్నాం ఎల్లా నాగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించండి




వైద్య సూచనలు ఇస్తున్న డాక్టర్ వెంకట శివ

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్‌:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యాధికారి వెంకట శివ సూచించారు. గురువారం మండల పరిధిలోని క్రిష్టిపాడు గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ హెల్త్ సెంటర్ నందు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకో వాలని, మురికి నీరు నిల్వ ఉంటే దోమలు ఎక్కువగా ఉంటాయని కాబట్టి మురుగు నిల్వ ఉన్నచోట ఫ్లోరినేషన్ చేయించాలని ఆయన సూచించారు. అనంతరం బిపి, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సి.ఎస్.ఒ విమల, ఎ.ఎన్.ఎం చెన్నమ్మ, ఆశా కార్యర్తలు లత, లక్ష్మి, 104 సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యశాఖకు కమిటీల ఏర్పాటు సంతోషకరం

## మత్స్యశాఖకు కమిటీల ఏర్పాటు సంతోషకరం



మంత్రి కొల్లు రవీంద్రకు కృతజ్ఞతలు తెలుపుతున్న నడిగడ్డ నాగేంద్ర, నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** అభివృద్ధిలో వెనుకబడిన కులాల వారి అభివృద్ధి కోరుతూ మత్స్యశాఖకు కమిటీలను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి, మంత్రి కొల్లు రవీంద్రలకు, రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీనివాసులు, ఏపి మత్స్యశాఖ డైరెక్టర్‌గా ఎన్నికైన ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జునలకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు నడిగడ్డ నాగేంద్ర మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్రకు పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు.

### ఉపాధి అవకాశాలు కల్పించడమే..

## స్కిల్ డెవలప్‌మెంట్ లక్ష్యం




మాట్లాడుతున్నఅధికారులు

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధి అవకాశాలు కల్పించడమే స్కిల్ డెవలప్‌మెంట్ లక్ష్యమని జిల్లా స్కిల్ అధికారి ఆనంద్ రాజ్‌కుమార్ పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకుల కొరకు పట్టణంలోని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో గురువారం మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు కరస్పాండెంట్ గోట్ల శేఖర్ అన్నారు. ఈ జాబ్‌మేళాలో 10 కంపెనీల ప్రతినిధు లు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. 126మంది నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొనగా 34మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ కుమార్, జిల్లా స్కిల్ కోఆర్డినేటర్ వై వీరేష్, ప్లేస్‌మెంట్ అధికారి సాయి తేజ, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయాలి

◆ **నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి**




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో నిర్దేశించిన ఇళ్ళ నిర్మాణాల పనులను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషనర్లు, డిఎల్‌డిఓలు, ఎంపీడీఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉగాది నాటికి 10,178 ఇళ్ళ పూర్తి చేయాలని నిర్ధేశించిన లక్ష్యంలో భాగంగా వారపు లక్ష్యాలు కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న డేటాను తక్షణమే పూర్తి చేయాలన్నారు. పేదల ఇళ్ళ నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

## నేడు ఉద్యోగుల సమస్యల పరిష్కార కార్యక్రమం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30నిమిషాల వరకు కలెక్టరేట్‌లోని పీజిఆర్ఎస్ హాలులో జరుగుతుందన్నారు. జిల్లాస్థాయిలో పరిష్కరించగల సమస్యలకు అర్జీలు స్వీకరించి 15 రోజుల్లోగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాజకుమారి తెలిపారు.

# రోగి ప్రాణరక్షణే వైద్యుడి కర్తవ్యం




మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** రోగి ప్రాణరక్షణే వైద్య వృత్తి యొక్క ప్రధాన కర్తవ్యం అని అడిషనల్ డిఎంఈలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ, హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ ఆధ్వర్యంలో గుడ్ క్లినికల్, లాబరేటరీ ప్రాక్టీస్ ఎథిక్స్ అనే మూడురోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వైద్యుడు తన కుటుంబ సభ్యులకి ఏ విధంగా వైద్యం అందిస్తారో అదే తరహాలో ప్రతి వ్యక్తికి వైద్యం అందించడం వైద్య వృత్తిని గౌరవించడమేనని తెలిపారు. రోగి చికిత్సకి సంబంధించిన పూర్తి సమాచారం అందించి వారి అనుమతి తీసుకోవాలన్నారు. లేబరేటరీ పూర్తి సమాచారం అందించి వారి అనుమతి తీసుకోవాలన్నారు. లేబరేటరీ పరీక్షలు కచ్చితంగా ఉన్నదని, పరికరాలలో ఉపయోగిస్తున్న నాణ్యమైన వి ఏజెంట్స్ సాంకేతిక సిబ్బందిపై ఆధారపడి ఉంటుందని వాటిని ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి మెడికల్ కౌన్సిల్ ప్రతినిధి సిటివిఎస్ విభాగాధిపతి డా. ప్రభాకర్ రెడ్డి, ఎంఏయు కోఆర్డినేటర్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి వైస్ ప్రిన్సిపల్ డా. సింధియా శుభప్రద, ఫార్మకాలేజీ విభాగాధిపతి డా. రాజేష్, కమ్యూనిటీ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. అరుణ తదితరులు పాల్గొన్నారు.

### దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను

## జయప్రదం చేయండి

**డోన్, మేజర్‌న్యూస్‌:** లేబర్ కోడ్‌ల రద్దు కొరకు 2026 ఫిబ్రవరి 12న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి.మాణిక్యంశెట్టి, టి.శివరాంలు మున్సిపల్ కార్మికులకు, అంగన్‌వాడీలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తరపున స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్‌కమీషనర్ ప్రసాద్‌గౌడ్, అంగన్‌వాడి వర్కర్స్ తరపున ఐసిడిఎస్ కార్యాలయం నందు సిడిపిఓ శంషాద్‌బేగంలకు సమ్మె నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పెద్ద ఎల్లయ్య, కుల్లాయప్ప, ఏసురత్నం, అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు సులోచనమ్మ, సుమలత, రహమద్బి, శ్రీలక్ష్మి, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

**శానిటరీ కిట్లను పంపిణీ**

ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ : కర్నూలు-కడప జాతీయ రహదారి అభివృద్ధి నిర్వహణలో భాగంగా రాయలసీమ ఎక్స్‌ప్రెస్ ప్రై.లి (ఆర్‌ఈపిఎల్), నన్నూరు టోల్ ప్లాజా యాజమాన్యం సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా గురువారం ఓర్వకల్లులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రాజెక్ట్ లజో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్‌ఈపిఎల్ ప్రాజెక్ట్ హెడ్ మదన్‌మోహన్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి కెజిబివి ఏపిసి లోకరాజు, ఎంఈఓ ఓంకార్ యాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పరిశుభ్రతపై ఆరోగ్య విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. అనంతరం ఉచితంగా శానిటరీ కిట్లను పంపిణీ చేశారు.

# వెంకటనాగిరెడ్డి మృతి




వెంకటనాగిరెడ్డి పార్థీవదేహానికి పూలమాలు వేస్తున్న మాజీ మంత్రి బుగ్గన

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని చంద్రపల్లె గ్రామ సర్పంచ్ జొన్నగిరి సరోజమ్మకు పతి వియోగం కలిగింది. ఆమె భర్త జొన్నగిరి వెంకటనాగిరెడ్డి(78) మృతి చెందారు. ఆయన ఊపిరితిత్తుల వ్యాధితో గత కొంతకాలంగా బాధప డుతున్నారు. కర్నూలులోని ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి కోలుకోలేక మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. పార్టీలకు అతీతంగా నేతలు, అధికారులు చంద్రపల్లి గ్రా మానికి వెళ్ళి సర్పంచ్ సరోజమ్మని ఓదార్చారు. మాజీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, న్యాయవాది నాగభూషణంరెడ్డి, బేతంచెర్ల మున్సిపల్ చైర్మన్ చలంరెడ్డి, టిడిపి నేత ఏపి విత్తనాభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, గ్రామ టిడిపి నేత లక్ష్మీనారాయణయాదవ్‌లు సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. అదేవిధంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నంద్యాల ఎంపి బైరెడ్డి, శబరి, ఎమ్మెల్యే బోండా ఉమ, మాజీ ఎమ్మెల్యేలు గంగుల నాని, ఎస్వీ.మోహన్‌రెడ్డిలు సంతాపం తెలిపారు. దిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్ ఆసుపత్రికి వచ్చి పరామర్శించారు.

## గుండెపోటుతో సిపిఐ నాయకుడు మృతి



మునిస్వామి పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి సభ్యులు, ఏపిఎస్ ఆర్టీసి డ్రైవర్ మునిస్వామి మృతి చాలా బాధాకరమని, ఆయన మృతి పట్ల సిపిఐ జిల్లా సమితిగా ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. మునిస్వామి పార్థివదేహంపై సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ మునెప్ప, ఎన్ లెనిన్ బాబులు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు దూల్ల భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు, ఎస్‌టియు రాష్ట్ర నాయకులు తిమ్మన్న, చేనేత రాష్ట్ర అధ్యక్షులు మాధవస్వామి, పట్టణ కార్యదర్శి శేషు కుమార్, జిల్లా సమితి సభ్యులు కృష్ణ గౌడ్, ఏఐటియుసి నాయకులు రాముడు, మధు, హమాలీ నాయకులు బజారి, విశ్వనాథ్, నాయకులు కొళాయి రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది టిఈ.వేణుగోపాల్ సంతాప సభ

**డోన్, మేజర్‌న్యూస్‌:** డోన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివంగత సీనియర్ న్యాయవాది టిఈ. వేణుగోపాల్ సంతాప సభను గురువారం పట్టణంలోని స్థానిక కోర్టు అవరణం నందు నిర్వహిం చారు. ఈ సంతాప సభకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వినోద్, అడిషనల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ సాకే జ్యోతి, డోన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్‌నాయుడు, ఉపాధ్యక్షులు కేజీ.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి నల్లమేకల మద్దయ్య, ప్రధాన కార్యదర్శి జె.రవిమోహన్, కోశాధికారి శ్రీనివాసులు, లేడీ రేపెంటేటివ్ మీనుగ కుమారి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయవాదుల గుమాస్తాలందరూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.శివరామకృష్ణ, రాగుల రాముడు, నందిపల్లి నారాయణ, బొంకూరి రవికుమార్, గార్లపాటి మద్దిలేటిస్వామి, టిఈ.రాఘవేంద్రగైడ్, టిఈ.నాగరాజు, ఆనందరావు, బేతంచెర్ల రాముడు వేణుగోపాల్ సేవలను గుర్తు చేశారు.


సంతాప సభలో పాల్గొన్న జడ్జీలు, న్యాయవాదులు

# శ్రీ చౌడేశ్వరీ ఆలయ అభివృద్ధికి విరాళం

**బనగానపల్లెరూరల్, మేజర్‌న్యూస్:** శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధి కొరకు నంద్యాల జిల్లా నంద్యాల వాస్తవ్యులు ఎం. రితేశ్వరరెడ్డి (నవోదయ కాంట్రాక్టర్) వారి కుటుంబ సభ్యులు రూ. 25000/- విరాళాన్ని ఆలయ కమిటీ ఛైర్మెన్ పి.వి నాగార్జున రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు. ఆలయ అర్చకులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.


విరాళం అందజేస్తున్న దృశ్యం

# పాడిపరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** పాడి పరిశ్రమల ఏర్పాటుకు పొదుపు మహిళలు ముందుకు రావాలని జిల్లా డిఆండిఏ పిడి హనుమానాయక్ సూచించారు. పొదుపు సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్న సంఘాల నుండి గ్రామ సంఘాల వరకు సేకరించిన సమాచారాన్ని మండల మహిళ సమాఖ్య నందు చర్చించాలన్నారు. ప్రతి మహిళ అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా అక్షరాలు నేర్చుకొని విద్యావంతులు కావాలన్నారు. పాడిపరిశ్రమల ఏర్పాటుకు మహిళలు ముందుకు వస్తే వారికి సహకారం అందించేందుకు ముందుటామన్నారు. ప్రతి మహిళ అన్ని రంగాలలో రాణించి అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డీనేటర్ చంద్రశేఖర్, శేఖర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిడి హనుమానాయక్

# కోటపాడు గ్రామం అభివృద్ధే ధ్యేయం

**శిరివెళ్ళ, మేజర్‌న్యూస్ :** శిరివెళ్ళ మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో వాడవాడల ఫాగింగ్ మిషన్‌తో సర్పంచ్ ఉశేన్‌బీగురప్ప ఆధ్వర్యంలో దోమలపై పాగింగ్ నిర్వహించినట్లు గ్రామపంచాయి తీ కార్యదర్శి మనోహర్ పేర్కొన్నారు. గ్రామ సమీపంలో తాగునీరు ఉండడం , గ్రామం చుట్టు మాగాని పంటలు ఉండడం వల్ల దోమలు గ్రామంలో ప్రవేశిస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. వెంటనే స్పందించిన సర్పంచ్ దోమల నివారణకు పాగింగ్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ మా ట్లాడుతూ నన్ను నమ్మి కోటపాడు గ్రామాభివృద్దే తమ ధ్యేయంగా వ్యవహరిస్తానని తెలిపారు. కోటపాడు సర్పంచ్ తీసుకున్న ఫాగింగ్ చర్యల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.


సర్పంచ్ ఉశేన్ బీ గుర్రప్ప ఆధ్వర్యంలో ఫాగింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

# బండ్ల గణేశ్‌ను కలసిన జనసేన సమన్వయకర్త

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** సంకల్ప యాత్రలో భాగంగా నంద్యాలకు చేరుకున్న జనసేన నాయకుడు బండ్ల గణేశ్‌ను నంద్యాల జనసేన సమన్వయకర్త పిడితల సుధాకర్ కలిశారు. సుధాకర్ మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి క్షేత్రానికి పాదయాత్ర చేస్తున్న బండ్ల గణేశ్‌కు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. గణేశ్‌కు సంఘీభావంగా పాదయాత్రలో పాల్గొన్నారు. కొద్దిసేపు వారి మధ్య చర్చలు జరిగాయి. ప్రధానంగా రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నగేష్, ప్రసాద్, సంపత్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బండ్ల గణేశ్‌ను టీడీపీ మైనార్టీ నాయకుడు బాబుల్లా కలసి గజమాలతో సత్కరించారు. శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ప్రసాదాన్ని అందజేశారు. బాబుల్లా మాట్లాడుతూ పాదయాత్రలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొనసాగాలని దేవున్ని కోరుకుంటున్నామన్నారు.


బండ్ల గణేశ్‌తో పిడితల సుధాకర్


బండ్ల గణేశ్‌ను గజమాలతో సన్మానిస్తున్న బాబుల్లా

# ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వరా ?

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులను ప్రభుత్వ అధికారులు ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదని, కనీస సమాచారం కూడా ఇవ్వడం లేదని జడ్పీటీసీ సోముల సుధాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిపి కుసుమలత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన సమాచారాన్ని అందించారు. కొక్కరంచ గ్రామానికి స్మశాన వాటికకు ప్రత్యేక స్థలం, రహదారిని ఏర్పాటు చేయాలని మండల ఉపాధ్యక్షుడు సింగార రంగ వినతి పత్రం అందజేశారు. రైతులకు సరిపడ్డ యూరియ అందించడం లేదని, వచ్చిన యూరియాను టీడీపీ నాయకులే పంచుకున్నారని తెలిపారు. 20 నెలలుగా ఎంపీటీసీ సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వడం లేదన్నారు. మండలంలో ఉన్న చెరువులు కబ్జాకు గురైనట్లు తెలిపారు. సంగమేశ్వరం, గువ్వలకుంట్ల గ్రామాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. జడ్పీటీసీ సుదాకర్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న, మినుము పంటలకు మద్దతు ధర లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని, ఎమ్మెల్యే వచ్చినప్పుడు కూడా సమాచారం ఇవ్వడం లేదన్నారు. కొలనుభారతి క్షేత్రాన్ని శ్రీశైలంకు దత్తతకు ఇవ్వడంలో ఎలాంటి తీర్మాణాలు చేయడం లేదని, స్థానికుల అభిప్రాయాలు తీసుకోకుండానే దత్తత ఇవ్వడం అన్యాయమన్నారు. మండల ప్రజల మనోభావాలు దెబ్బతిన్నట్లు తెలిపారు. మండలంలో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో మేరి తెలిపారు. ఎంపీటీసీ సభ్యుల గౌరవ వేతనం మంజూరుకై జిల్లా అధికారులకు సమాచారం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ ఉమారాణి, పిఆర్‌ఎఇ మద్దిలేటి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ జుబేర్, వ్యవసాయ అధికారిణి అమీరున్నిసా బేగం, ఎపిఓ విమలమ్మ, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి

## అవార్డు గ్రహితలకు
# ఘన సన్మానం




వెలుగోడు, మేజర్‌న్యూస్ : మండల అధికారులైన వ్యవసాయ అధికారి స్వాతి , వెలుగోడు గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేంద్రలకు జనవరి26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ గణియా రాజకుమారి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందుకున్నందుకు గాను టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి ఖలీలుల్లా ఖాన్, సొసైటి చైర్మెన్ మండ్ల శంకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బాల సుబ్బయ్యలు అధికారులను పుష్పగుచ్చాలతో శాలువాలతో సత్కరించారు.

# అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్న డోన్ సీఐ ఇంతియాజ్ బాషా

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** అధికార పార్టీకి డోన్ సీఐ ఇంతియాజ్ బాష తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాబా ఫకృద్దీన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, వర్కింగ్ ప్రసిడెంట్ హరినాథ్‌లు ధ్వజమెత్తారు. నంద్యాలలో గురువారం పాత్రికేయులతో మాట్లాడుతూ కార్మిక సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నారాయణపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డోన్ మండలం తిమ్మాపురంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలు పరిశీలించగా గ్రామంలో ఉపాధి పనులకు వెళ్ళే వారు కేవలం 9 మంది మాత్రమే అయితే మస్టర్‌లో మాత్రం ఫీల్డ్ అసిస్టెంగా చెలామని అవుతున్న శ్రీనివాసులు తనకు ఇష్టం వచ్చిన వారితో 54 మందికి హాజరు వేయడం జరిగిందన్నారు. ఇదే విషయాన్ని నంద్యాల జిల్లా పిడి సూర్యనారాయణకు ఫిర్యాదు చేశారన్నారు. తిమ్మాపురం గ్రామానికి ఎంపీడీవో, ఎపిఓలు వెళ్లి అక్కడ పరిశీలించి తప్పుడు నివేదికలు జరుగుతున్నాయని గుర్తించారన్నారు. అక్కడే ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు మహిళలు అని కూడా చూడకుండా నానా దుర్భషలాడగా స్థానిక నాయకులు వారించారన్నారు. అధికార పార్టీ అనే అహంకారంతో దౌర్జన్యం చేస్తూ దాడి చేస్తే సీఐ బాష మండల కార్యదర్శి నారాయణ, గ్రామ కార్యదర్శి సురేష్‌పై లాఠీతో దాడి చేయగా తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. సీఐపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరుగక పోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

## అన్ని జబ్బులకు హోమియోలో
# మెరుగైన వైద్యం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** అన్ని రకాల జబ్బులకు హోమియో పతిలో మెరుగైన వైద్యం అందించబడుతుందని డా. సులోచన ఎమర్జెన్సీ హోమియో హాస్పటల్ కన్సల్టెన్సీ రఘురాముడు యాదవ్ అన్నారు. మండలంలోని గుంతకందాలలో గురువారం అన్ని అనారోగ్య సమస్యలకు హోమియో పతి చికిత్సతో శాశ్వత పరిష్కారం అనే కరపత్రాలను పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ నంద్యాలలోని సంజీవనగర్ రామాలయం వద్ద డా. సులోచన హోమియో హాస్పటల్ నందు డాక్టర్లు బండారు నాగేశ్వరరావు యాదవ్, ముత్యాల రాగ సులోచన యాదవ్ కీళ్ళ నొప్పి, స్త్రీలలో గర్భాశయ వ్యాధులకు, గ్యాస్ ట్రబుల్, కిడ్నీ, థైరాయిడ్, చర్మ తదితర సమస్యలకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ అవ కాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

# మహిళల భద్రతపై అవగాహన

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** మహిళ భద్రతకు విద్యార్థులకు శక్తిటీం ఆధ్వర్యంలో కోవెలకుంట్ల సిఐ హనుమంతు నాయక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహిళలభద్రత, బాల్యవివాహాలు ఫోక్సో కేసులు, సైబర్ భద్రత, ర్యాగింగ్ వంటి కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఏమైన సమస్యలు ఉంటే పోలీస్ శాఖ సహాయం కోరకు 100,112 నెంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునన్నారు. ఎవరైన సైబర్‌క్రైమ్ నేరాగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 నెంబర్‌కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునన్నారు. చిన్నపిల్లలపై జరిగే అఘాయిత్యాలకు 1098నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో శక్తిటీం అధికారులు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి, పోలీస్ టీం పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిఐ హనుమంతు నాయక్

# యర్రగుంట్లలలో ఫాగింగ్
## – సంతోషం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు

శిరివెళ్ళ, మేజర్‌న్యూస్ : శిరివెళ్ళ మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామ ప్రజలపై దోమల దండ యాత్ర అనే శీర్షికపై శిరివెళ్ళ మండలాధికారులు స్పందించి యర్రగుంట్ల గ్రామంలో ఫాగింగ్(పోగబండి) వీధివీధి ఈ ఫాగింగ్ నిర్వహించచడంతో యర్రగుంట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడే స్పందించడం కాకుండా గ్రామాభివృద్ధిపై గ్రామ ప్రజల ఇబ్బందులపై స్పందించి ఈ ఫాగింగ్ ప్రతి రోజు సాయంత్రం గ్రామంలో తిప్పితే బాగుంటుందని గ్రామ ప్రజలు కోరుకుటుంటున్నారు.

సూర్య



## ప్రయాణాల సమయంలో మహిళలు జాగ్రత్తగా ఉండాలి

◆ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** మహిళలు బంగారు ఆభరణాలు వేసుకుని ప్రయాణాలు చేస్తున్నారా... అయితే ప్రయాణాల సమయంలో మహిళలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో బస్టాండ్‌లో బస్సులో సీటు కొరకు హడావుడిలో ఎక్కేటప్పుడు రద్దీ ఎక్కువగా ఉన్న చోట్ల ఇదే అదునుగా చూసుకుని కేటుగాళ్లు దొంగతనాలకు పాల్పడుతుంటారని, మహిళలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. కేటుగాళ్లు కూడా టికెట్ బుక్ చేసుకుని మీతో కలిసి ప్రయాణం చేసే విధంగా ఉంటూ మీరు ఎక్కిన బస్సులోనే ఉంటారన్నారు. ఎవరినైతే టార్గెట్ చేస్తారో వారి ప్రతి కదలికలను గమనిస్తూనే ఉంటారన్నారు. ఇక టైం చూసి బ్యాగ్ లేదా ఏకంగా మెడలో నుంచో బంగారాన్ని కొట్టేస్తారన్నారు. ప్రయాణం చేసేటప్పుడు వీలైనంత వరకు బంగారు ఆభరణాలు ధరించకపోవడం ఉత్తమం అని అన్నారు. అపరిచితులను నమ్మి కొద్దిగా బ్యాగ్, లగేజీలను చూస్తూ ఉండండి అని వెళ్లకూడదని, ప్రయాణాలలో తెలియని వ్యక్తులు ఇచ్చిన తినుబండారాలను తీసుకోకూడదన్నారు. నేరాల నివారణకు, అసాంఘిక శక్తుల కదలికలపై పోలీసులకు సమాచారం అందించి సహకరించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు, జిల్లా ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఎక్కడైనా అనుమానితులు కనిపిస్తే అత్యవసర సమయంలో వెంటనే డయల్ 112 లేదా డయల్ 100కు ఫోన్ చేసి స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. బంగారు ధరలు పెరగడంతో చోరీలకు అవకాశం ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మహానంది అరటికి జియోట్యాగ్ గుర్తింపు
# తెచ్చేందుకు కృషి

◆ ఉద్యానవనశాఖ అసోసియేట్ డీన్ ఆర్‌వీఎస్‌కె రెడ్డి



రైతు సదస్సులో మాట్లాడుతున్న డీన్ ఆర్‌వీఎస్‌కె రెడ్డి

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది అరటికి మంచి గుర్తింపు ఉందని ఈ అరటికి జియో ట్యాగ్ గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తామని ఉద్యానవన శాఖ అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్‌వీఎస్‌కె రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని బుక్కాపురం గ్రామంలో రైతు సదస్సు కార్యక్రమాన్ని ఉద్యానవన శాఖ కళాశాలలో విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయనతో పాటు ఏడిఆర్ మల్లికార్జున, పలువురు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. రైతులకు అరటి, పసుపు లాంటి ఉద్యానవన పంటల సమస్యలపై నివృత్తి కలిగించారు. పంట దిగుబడికి పండించే విధివిధానాలపై పలు సూచనలు చేశారు. ఉద్యానవన కళాశాల విద్యార్థుల రావే ప్రోగ్రామ్‌ల భాగంగా చివరి రోజున రైతు సదస్సును నిర్వహించారు. ఉద్యానవన పంటల దిగుబడుల ప్రదర్శనను నిర్వహిం చారు. పంటలల్లో వచ్చే తెగుళ్లు రైతుల సమస్యలపై అడగగా వారికి పరిష్కారం తెలిపారు. సేంద్రియ వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపాలని ఎరువుల వాడకం తగ్గించి మందులు లేని ఆహారాన్ని ప్రజలకు అందించాలన్నారు. సేంద్రీయ ఎరువులు వాడడం వల్లన పొలం కూడా ఆరోగ్యంగా ఉండద న్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఠాగూర్‌నాయక్, డాక్టర్ దీప్తి, సీనియర్ సైంటిస్టులు డాక్టర్ కిషోర్‌కుమార్, గ్రామ సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీటీసి, మండల ఉపాధ్యక్షురాలు లక్ష్మీనరసమ్మ, మండల హెచ్‌వో హరేంద్ర పాల్గొన్నారు.

## బాబాకు రూ.5వేల నోట్ల దండ బహూకరణ



కరెన్సీతో తయారు చేసిన దండతో బొబ్బల శివరామిరెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్‌:** పట్టణ సమీపంలోని 44వ నెంబర్ జాతీయ రహదారి పక్కనే ఉన్నటువంటి శిరిడీ సాయిబాబా మందిరంలో కొలువైన సాయిబాబా విగ్రహానికి ఓ భక్తుడు కరెన్సీ నోట్ల దండను బహూకరించారు. మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన బొబ్బల శివరామిరెడ్డి రూ. 5వేల కరెన్సీ(రూ. 10 నోట్లు, రూ. 20 నోట్లు) దండను గురువారం కమిటీ సభ్యులకు అందజేశారు.

# రబీ పంటలను ఆన్‌లైన్ చేసుకోవాలి



పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి ప్రసాదరావు

నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో : రైతులు రబీలో సాగు చేసే పంటలను తప్పని సరిగ్గా నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి ప్రసాదరావు అన్నారు. గురువారం ఆయన పంట నమోదు కార్యక్రమంలో భాగంగా పుసులూరు, కానాల గ్రామాల్లో పంటలను పరిశీలించారు. ప్రసాదరావు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పంట నమోదు జరుగుతుందన్నారు. రైతులు వారి రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి పంటలను నమోదు చేసుకోవాలన్నారు. పంట నమోదు వల్ల ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటకు నష్టం జరిగితే ప్రభుత్వం ద్వారా పంట కొనుగోలుకు ఉపయోగపడుతుందన్నారు. రైతులు పంట ఆన్‌లైన్‌లో నమోదు చేయబడినది లేనిది తెలుసుకునే విధంగా రైతుల మొబైల్ ఫోన్‌కు మూడు సార్లు సంయుక్త సమాచారం పంపడం జరుగుతుందన్నారు. వెంటనే రైతులు పంట వివ రాలను ధృవీకరించాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చిన్నారి కడుపులో పిన్నీసును వెలికి తీసిన డాక్టర్

**బనగానపల్లెరూరల్, మేజర్‌న్యూస్‌:** బనగానపల్లె మండల పరిధిలోని అప్పలాపురం గ్రామానికి చెందిన రాజశేఖర్, వాణిల కుమారుడు శన్ముఖ ఆడుకుంటూ అనుకోకుండా పిన్నీసును మింగేశాడు. గమనించిన తల్లిదండ్రులు బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు స్కానింగ్ చేసి కడుపులో ఉన్న పిన్నీసును చాకచక్యంగా తొలగించేలా వైద్యం నిర్వహించారు.

# తల్లి కష్టం...గెలిచింది !

ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికైన కుమారుడు తెలుగు గురుమూర్తి



తెలుగు గురుమూర్తి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కాల్వ బుగ్గ గ్రామానికి చెందిన తెలుగు రామేశ్వరమ్మ జీవితం నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచింది. రోజు వారి కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించిన ఈ నిరుపేద తల్లి ఎన్నో కష్టాలను తట్టుకుని కుమారుడిని ఉన్నత స్థాయికి చేర్చిన త్యాగానికి నేడు తగిన ఫలితం దక్కింది. చిన్న తనంలోనే తండ్రి అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ భారం మొత్తం తల్లిపై పడింది. అయినా కుమారుడు తెలుగు గురుమూర్తి చదువుపై నమ్మకం కోల్పోకుండా, కూలీ పనికి వెళ్లి, వచ్చిన ప్రతి రూపాయిని అతడి విద్యకే ఖర్చు చేశారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో పట్టుదలగా చదివిన గురుమూర్తి గ్రూప్స్ పరీక్షల్లో ప్రతిభ చూపి ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)గా ఉద్యోగం సాధించడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు నిండింది. పేదరికం, ఆర్థిక ఇబ్బందులు, అనేక అవరోధాలు ఎదురైనా తల్లి త్యాగం ఫలించడంతో రామేశ్వరమ్మ కన్నీళ్లతో ఆనందం వ్యక్తం చేశారు. తన కుమారుడు ప్రభుత్వ అధికారి కావడం జీవితంలో లభించిన గొప్ప గౌరవమని ఆమె భావోద్వేగంగా తెలిపారు. తల్లిదండ్రుల త్యాగం ఎంత గొప్పదో మరోసారి నిరూపించిందని స్థానిక పెద్దలు అభిప్రాయపడ్డారు.

## పవర్ లిఫ్టింగ్ లో కస్తూరిబా విద్యార్థుల ప్రతిభ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** చదువులోనే కాదు పవర్ లిఫ్టింగ్ (శక్తి ఆధారిత క్రీడా )లో సైతం రానిస్తూ ఆడపిల్లలు ఎందులో తక్కువ కాదని నిరూపిస్తున్నారు.అందులో భాగంగా సి. బెళగల్ మండల కస్తూరిబా పాఠశాల విద్యార్థినీలు బుధవారం జిల్లా కేంద్రంలో డిఎస్ఏ అవుట్డోర్ స్టేడియంలో జరిగిన పవర్ లిఫ్టింగ్ క్రీడాలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన కే.కీర్తన, వాణి గోల్డ్ మెడల్ సాధించగా,సి.లక్ష్మీనరసమ్మ సిల్వర్ మెడల్ సాధించగా,జి చాముండేశ్వరి కాంస్య పతకాలు సాధించారు. క్రీడాలో రానిస్తూ పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరుప్రతిష్టను సాధించారు. కస్తూరిబా పాఠశాల విద్యార్థులు ప్రతిభ సాధించడంతో పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా చైర్మన్ ప్రమాణస్వీకారం



చైర్మన్ యటగిరి రాంప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మల్లికార్జున

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం ఏర్పాటు చేసిన ఏపి ఫిషరీస్ ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా యటగిరి రాంప్రసాద్ ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర బెస్త సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున హజరైయ్యారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారులందరికీ అన్ని రకాలుగా అండగా ఉండి, వారి సమస్యలపై పోరాడి వాళ్ళకి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి మండల వైస్ ప్రెసిడెంట్ నాగేంద్ర, ఉమ్మడి కర్నూలు జిల్లా ఏఐఎఫ్‌సిటీఎఫ్ అధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సీఐ ఇంతియాజ్‌భాషపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి



డీఎస్పీ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌: సిపిఐ మండల కార్యదర్శి నారాయణ, సురేష్‌లపై దాడి చేసిన పట్టణ సిఐ ఇంతియాజ్‌భాషపై వెంటనే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య, నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు, కౌన్సిలర్ సుంకయ్యలు డిమాండ్ చేశారు. ఆ మేరకు గురువారం పట్టణంలోని సిపిఐ కార్యాలయం నుంచి పాతబస్టాండ్ మీదుగా డిఎస్పి కార్యాలయం వరకు సిపిఐ నిరసన ర్యాలీ చేపట్టింది. అనంతరం డిఎస్పి కార్యాలయం ముందు బైఠాయించి సిపిఐ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిమ్మాపురంలోని ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవినీతిని ప్రశ్నించినందుకు సిపిఐ పార్టీ నాయకుడు దళితుడైన నారాయణను కులం పేరుతో దూషిస్తూ సిఐ దాడి చేయడం దుర్మార్గమన్నారు. అధికార పార్టీకి తొత్తుగా పనిచేస్తున్న సిఐ డోన్‌లో ఎమ్మెల్యే కోట్ల రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాడని ఆరోపించారు. సిఐ వ్యవహారంపై మానవ హక్కుల సంఘానికి, డిజిపికు ఫిర్యాదు చేస్తామని బాధితులకు న్యాయం జరగని పక్షంలో ప్రైవేట్ కేసు కూడా వేస్తామన్నారు. అనంతరం డోన్ డిఎస్పి శ్రీనివాసులుకు లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. విచారణ చేసి చర్యలు తీసుకుంటామని డిఎస్పి హామీ ఇవ్వడంతో సిపిఐ శ్రేణులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో నాయకులు రాధాకృష్ణ, మోటా రాముడు, కోయిలకొండ నాగరాజు, అబ్బాస్, పుల్లయ్య, భార్గవ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.